జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
ఆదివారం 16,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 11

## వరంగల్ నూతన కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్



**వరంగల్ బ్యూరో, మార్చి 15 (ప్రజాజ్యోతి):**

ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సన్ ప్రీత్ సింగ్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు శాంతి భద్రతల అంశాలపై చర్చించుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో.. “ఏఐ” విద్యాభోదన



- విద్యార్థులకు ‘ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్’ ద్వారా సులభతర విద్యా బోధన..
- 11 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభం
- పది కి పది జీపీఏ సాధిస్తే విద్యార్థులకు దావత్ ఇస్తానన్న కలెక్టర్..
- అంగన్వాడి నిర్వహణపై అసహనం.. సూపెర్వైజర్ పై కలెక్టర్ ఆగ్రహం

**వరంగల్ బ్యూరో /నర్సంపేట, మార్చి 15 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ విద్యా బోధన మొదలయ్యింది. విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన చేయవచ్చని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద నేటి నుండి జిల్లాలోని 11 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన కార్యక్రమం ప్రారంభించారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా బోధనను కలెక్టర్ ప్రారంభించారు. ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జెల్లీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను కలెక్టర్ ప్రారంభించారు.

వివరాలు 2లో..



# ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



2

**వరంగల్ బ్యూరో, మార్చి 15 (ప్రజాజ్యోతి):**

మార్చి 31 నాటికి లే అవుట్ లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. ఎల్.ఆర్.ఎస్ పై అవగాహన కల్పించేందుకు శనివారం డిసిసిబి కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానర్ లు, లే అవుట్ రైటర్ లు, బిల్డర్లతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. 26 ఆగస్టు 2020 కు ముందు కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్నవారు జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకువారు, అదేవిదంగా జిల్లాలోని జిడబ్ల్యూ ఎంసీ, నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల ద్వారా దరఖాస్తూ చేసుకొన్నవారు. ముందుకు వచ్చి డబ్బులు చెల్లించి క్రమబద్దీకరించు కోవాలని కోరారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బి పాటు కొనుగోలు చేసినవారికి సమాచారం అంధించి అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం

# నియోజకవర్గ యువతీ యువకులకు స్వయం ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పనకు అధికారులు కృషి చేయాలి

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

2



## ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లాప్రజలుసద్వినియోగంచేసుకోవాలి

చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లారు యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. తిరస్కరణకు గురి అయితే చెక్కించిన డబ్బుల నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్.ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ లు ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి యాదయ్య, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ సిపి రవీందర్ రాడేకర్, ఆదనవు కమిషనర్ జోనా, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్లు బిల్డర్లు లేఔట్ ప్లానర్లు, టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు. 51

## కాన్సిరాం ఆశయ సాధనకు కృషి చేయాలి



**రాయపర్తి, మార్చి 15, ప్రజా జ్యోతి :** కాన్సిరాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల ఇన్చార్జి గారే వెంకటస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోనీ అంబేద్కర్ సెంటర్ లో కాన్సిరాం 91వ జయంతి వేడుకలను ధర్మ సమాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుగొండ గణేష్, ఉపాధ్యక్షులు గద్దల శ్రీకాంత్, మండల నాయకులు కందుకూరి సదానందం, ఇల్లబెల్లి సాగర్, కొత్తూరు మల్లేష్, గారే మహేందర్, గారే విష్ణు, నాగరాజు, అశోక్, గారే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులకురాజ్యాధికారమే అంతిమలక్ష్యం:మాన్యశ్రీకన్షీరామ్



**నర్సంపేట/మార్చి15/ప్రజాజ్యోతి** :ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ గ్రౌండ్ పాత.నిరసనదీక్షలు .5 రోజుకుచేరుకోవడం జరిగింది.నిరసన దీక్షలకు సభ అధ్యక్షులు వహించగా తడుగుల విజయ్ మాదిగ.మాదిగ.మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా దళిత రత్న కల్లపెల్లిప్రణయ్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు నిరసన దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూదీక్షలో బహుజన్ రాజ్యాధికారం శిల్పి మాన్యశ్రీ కాన్షిరాం 91వ జయంతిని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ.ప్రపంచంమేధావిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని పిలుపు లో భాగంగా మాన్యశ్రీ కన్షీరామ్ఉత్తరప్రదేశరాష్ట్రం మాయావతి.దళిత మహిళను ముఖ్యమంత్రిగా అందించిన ఘనత మాన్యశ్రీ కాన్షిరంగారిదితెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహజన అధికారం కోసం ఉద్యమించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు పిలుపు నిస్తున్నాం. దీక్షలో పాల్గొన్న ప్రతినిధులు,రజిత,నిర్మలబాబు, వీరేశం, సుధాకర్ చారి రాజు ఉప్పలయ్యయాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వపాఠశాలల్లో "ఏఐ" విద్యాబోధన

**వరంగల్ బ్యూరో /నర్సంపేట, మార్చి 15 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ విద్యా బోధన మొదలయ్యింది. విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన చేయవచ్చని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద నేటి నుండి జిల్లాలోని 11 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన కార్యక్రమం ప్రారంభించారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా బోధనను కలెక్టర్ ప్రారంభించారు. ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జెల్లీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ)తో విద్య బోధనను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు వరంగల్ జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభి ంచుకున్నామని అన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.



ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు వరంగల్ జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**10వ తరగతిలో పది కి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తా:కలెక్టర్**

పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తానని తెలిపారు.

**నాణ్యమైన భోజనం అందించాలి**

మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్టోర్ రూమ్ లో సరుకులను బియ్యాన్ని పరిశీలించి సక్రమంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.

**అంగన్వాడి నిర్వహణ పై కలెక్టర్ ఆగ్రహం**

అనంతరం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని తెలుసుకొని మధ్యాహ్నం అందించిన భోజనాన్ని, అందిస్తున్న ఆరోగ్య పాల ప్యాకేట్ గడువు తేదీలను పరిశీలించి తాజావి ఎప్పుడికవుడు అందించాలన్నారు. అంగన్వాడి కేంద్ర భవనానికి పెయింటింగ్ వేయకపోవడం, నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ భవనంలోని కిటికీలకు వెంటనె మెష్ లు ఏర్పాటు చేయాలని, నిర్వహణ సక్రమంగా చేస్తూ మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అంగన్వాడి సూపర్వైజర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సృజన్ తేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు. అంగన్వాడి సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ యువతీ యువకులకు స్వయం ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పనకు అధికారులు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి బీమార్చి 15: ( ప్రజా జ్యోతి ) :** పరకాల నియోజకవర్గం యువతి యువకులకు స్వయం ఉపాధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా అధికారులు కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో పరకాల నియోజకవర్గ పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ కొరకు ట్రైనింగ్ సెంటర్, పాల డైరీ లా ఏర్పాటు కు నియోజకవర్గ నిరుద్యోగం యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా జాబు మేళ నిర్వహణ కార్యక్రమాన్ని హనుమకొండ ,వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద ,వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసి వారు మాట్లాడుతూ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ, ట్రైనింగ్ సెంటర్ టెక్స్టైల్ పార్కు, పాల డైరీ ల ఏర్పాటు ,జాబ్ మేళా తదితర అంశాలపై కలెక్టర్లు, అధికారులతో సమీక్షించి చర్చించారు. అదేవిధంగా మహిళలు ,యువత సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో అధికారులు భాగస్వామ్యం అయ్యేలా కలెక్టర్లు కృషి చేయాలని అన్నారు. సబ్సిడీ పథకాలు అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులతో ఏర్పాటు చేసిన సొసైటీలు పాడి రంగంలో రానిచ్చే విధంగా పాల డైరీ ల ఏర్పాటు చేయడానికి ముందస్తుగా నిలుస్తున్న ముల్కనూర్ సొసైటీలో శిక్షణ



కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు .రైతు సొసైటీ సభ్యులకు ప్రభుత్వం కల్పించే సబ్సిడీ అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. పాడిలో కొత్త రైతులను ప్రోత్సహించే విధంగా గుర్తించాలని అన్నారు. రైతులకు వివిధ రకాల ప్రోత్సాహకాలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్నాయని వాటిని రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే నెల ఏప్రిల్ 4న దామర మండలానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరవుతున్నారని, నియోజకవర్గంలో చిన్న తరహా పరిశ్రమల స్థాపన ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలించాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ,నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపుగా 3500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం నమోదయి ఉన్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏప్రిల్ 4న జాబ్ మేళా నిర్వహిస్తామని అందుకు 50 వరకు వివిధ రకాల పంపనీలు వస్తున్నాయని ఈ అవకాశాన్ని నియోజకవర్గ యువత సద్వినిగం చేసుకోనేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల పి ప్రావిణ్య డాక్టర్ సత్య శారద కలెక్టర్లతో పాటు అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## జయహెూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ



**పర్వతగిరి,మార్చి, 15(ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ, చౌటపల్లి, కొంకపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు జయహెూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజు పరీక్షమెటీరియల్ పంపిణీ చేసారు. కొంకపాక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలని అన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సాయం చేయాలనే లక్ష్యంతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి 7 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు, పిఆర్టియు మండల అధ్యక్షులు భూక్యా రాములు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. పిఆర్టియు మండల కార్యదర్శి నాగేశ్వర్,చింతనెక్కొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య ,చౌటపల్లి ప్రత్తున్మయ్య ,కొంకపాక బిక్షపతి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 15

## అయిత వెంకన్నకుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి,,మార్చి, 15(ప్రజాజ్యోతి):**
పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండల కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిత వెంకన్న, శుక్రవారం శుక్రవారం శుక్ర వారం సాయంత్రం ఆనారోగ్యం తో మరణించగా వారీ పార్థివ దేహాన్ని సందర్శించి,పూల మాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ టీ.పీ.సీ.సీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు. గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్. మండల పార్టీ నాయకులు గారే బిక్షపతి,మల్యాల నరసింహమూర్తి,ఎండి గౌస్,అయిత కమలాకర్ మరియు స్థానిక పాల్గొన్నారు.

## నూకల శ్రీ రంగారెడ్డికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శ

**-నూకల శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి నివాళి**



**మరిపెడ,,మార్చి, 15(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి కి పితృవియోగం కలిగింది. నూకల శ్రీ రంగారెడ్డి తండ్రి నూకల శ్రీనివాసరెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని వారి స్వగృహంలో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ శనివారం హైదరాబాదులో శ్రీనివాస్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నూకల శ్రీ రంగారెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, జిల్లా మాజి కో ఆప్షన్ ఆయుబ్ పాషా, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న,బీఆర్ఎస్ మండల నాయకులు గుగులోత్ రాంబాబు నాయక్,తేజావత్ రవీందర్ నాయక్ వున్నారు.

# కొమ్మాల జాతరకు కదిలిన కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే





**నర్సంపేట/మార్చి, 15 (ప్రజాజ్యోతి):**
గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతరను పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గం నుండి వందలాదిగా కదిలిన కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పూర్వం నుండి హెూలీ పర్వదినం నుండి ప్రారంభమయ్యే కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు నర్సంపేట నియోజకవర్గం తో పాటు వరంగల్ జిల్లాలో ప్రభ బండ్లను కట్టే ఆనవాయితీ కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ తరఫున నర్సంపేట నియోజకవర్గంలోని వందలాది గ్రామాల నుంచి ప్రభలు కట్టి లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో ఉత్సాహంతో మెల తిరిగి లక్ష్మీ నరసింహ స్వామి కరుణాకటాక్షాలకు పాత్రులై ఈ ప్రాంతమంతా కూడా సుభిక్షంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు అంతేకాకుండా కొమ్మల లక్ష్మీ నరసింహ స్వామి ఎంతో మహిమ గల దైవమని ఆ లక్ష్మీనంసింహస్వామి దీవెనలతో నర్సంపేట నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ,పెద్ద ఎత్తున ప్రబల వెంట గ్రామాల లోని ప్రజలు,మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భాజా భజంత్రీలతో కాంగ్రెస్ పాటలతో నాట్యాలాడుతూ పాల్గొన్నారు.

## కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తిదాం

**-డాక్టర్ గుగులోతు రవి**



**మరిపెడ,మార్చి, 15(ప్రజాజ్యోతి):**
తెలంగాణ ప్రభుత్వం జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్ఠు వ్యాధిగ్రాస్తుల గుర్తింపు ఉద్యమం ఈ నెల మార్చి 16 వ తారీకు నుండి మార్చి 31 వరకు ప్రతి ఆశ మరియు ఎన్ఎంఎంఎస్ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ప్రతి రోజు రెండు వరాలు లెప్రసీ లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని డాక్టర్ రవి ఆశాలకు, ఏఎన్ఎంఎస్ శిక్షణ కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడు తూ కుష్ఠు వ్యాధి మైక్రో బాక్టీరియం లెప్రే అనే బాక్టీరియా వలన వచ్చే అతి సామాన్యమైన వ్యాధి. కుష్ఠు వ్యాధి ముఖ్యంగా చర్మానికి,నరాలకు సోకుతుంది. కుష్ఠు వ్యాధి మచ్చలు సహజ చర్మపు రంగు కంటే తక్కువ లేదా ఎరుపు లేదా రాగి రంగు కలిగి ఉంటాయి. మచ్చలపై స్పర్శ ఉండదు. నొప్పి ఉండదు. దేహంలో ఏ ప్రదేశంలోనైనా రావచ్చు ను. కుష్ఠు వ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి ,వ్యాధి లక్షణా లు బహిర్గతం కావటానికి సగుటున 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు పడుతుంది. కుష్ఠు వ్యాధి ఎవరికైనా రావచ్చును. దీనికి వయస్సు లింగ బేధం లేదు. కుష్ఠు వ్యాధి వంశ పారంపర్యం కాదు,శాపం - పాపం అంతకన్నా కాదు. కుష్ఠు వ్యాధి యం. డి. టి. (బుహుళ ఔషధ చికిత్స)తొ 6 నెలల నుండి 12 నెలల్లో పూర్తిగా నయం అవుతుందని వివరించడం జరిగింది. ప్రారంభదశలో గుర్తించి యం డి టి చికిత్స ఇచ్చినచో కుష్ఠు వ్యాధి అంగవైకల్యానికి దారితీయదు. కుష్ఠు వ్యాధి చికిత్స అన్ని ఆరోగ్య కేంద్రములలో ఉచితముగా లభించును. డాక్టర్ స్వామి, సూపెర్వైసోర్ కృష్ణ,సుదర్శన్, లక్ష్మికుమారి,పద్మ,పల్లె దవాఖాన సిబ్బంది, ఎన్ఎంఎంఎస్,ఆశాలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ బ్యూరో, మార్చి 15 (ప్రజాజ్యోతి):**
వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, పాల్గొన్నారు.

## హేమాచల క్షేత్రంలో భక్తుల రద్దీ



**మంగపేట,మార్చి, 15(ప్రజాజ్యోతి):**
రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయానికి శనివారం భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం స్వామి వారి ఆలయ సమీపంలోని చింతామణి జలధార, ఎద్దుముక్కు ప్రాంతాలను సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి మహిమల గురించి భక్తులకు వివరించారు. ఆలయ అర్చకులు, భక్తులు, అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**మంగపేట ,మార్చి, 15 (ప్రజాజ్యోతి):**
మండలంలోని వాడగూడెం గ్రామానికి చెందిన వాసం చరణ్, కొత్త మల్లూర్ గ్రామానికి చెందిన పుణ్యం గోవర్ధన్, కమలాపురం గ్రామానికి చెందిన తలపనేని రాఘవయ్య, బాలన్నగూడెం గ్రామానికి చెందిన దన్నూరి సాయి ఇటీవలే మృతి చెందగా మృత్తుల కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పరామర్శి బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, జిల్లా మాజీ గ్రంధాలయం మాజీ చైర్మన్ పోరిక గోవిందా నాయక్ , సొసైటీ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, కాకులమర్రి ప్రదీప్ రావు, కర్రీ శ్యాంబాబు, కూర్బన్ ఆలీ, కొమరం రాంమూర్తి ,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, సొసైటీ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మండల నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి, చిలకమర్రి రాజేందర్, గాదె శ్రీనివాస్ చారి, మలికంఠ శంకర్, పూజరి శ్రీను, దంతనపల్లి నరేందర్, నర్సింహాలు, కుదురుపాక చిట్టిబాబు, యాలవర్తి శ్రీనివాస్, సయ్యద్ హుసేన్, మహ్మద్ కౌసర్ పాషా, పొదవెంకట్రావు, ముళ్ళపూడి వాసు, సత్యనారాయణ, పాలేటి శ్రీహరి, శ్రీను, మువ్వా రాము, సాయి, తేజ, రాయసాహెబ్, మంచర్ల నాగేందర్, నాగేశ్వరరావు, చికుర్తి సుధాకర్, గంగుల శ్రీనివాస్, తడెల ధర్మ, పంజాల సత్యం, గ్రామ కమిటీ అధ్యక్షులు చదలవాడ సాంబశివరావు, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, పుల్లారావు, పండా శ్రీనివాస్, తుక్కని శ్రీనివాస్, యగ్గడి అర్జున్ ,మునిగాల సాంబులు, పొదేం రాం బాబు, సోషల్ మీడియా వారియర్స్ నిమ్మగడ్డ ప్రవీణ్, కర్రీ శ్రీను, గౌని రమేష్, మునిగాల నరేష్, పూజరి సతీష్, గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సభను కచ్చితంగా అడ్డుకుంటాం

**-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య**



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి,మార్చి, 15(ప్రజాజ్యోతి):** – రేవంత్ రెడ్డి చెప్పినట్టు రాజీనామా చేయకుండా పార్టీ మారిన వారిని రాళ్లతో కొట్టండి అన్నావు. రేపు కడియం శ్రీహరి పై మొదటి రాయి నువ్వు వేస్తే మిగతా రాయిలు వేయడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని రాజయ్య ఘాటు వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గం లో శనివారం ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజు అలవి గాని హామీలు ఇచ్చి అధికారమెక్కిన కాంగ్రెస్సు ప్రశ్నిస్తున్న టిఆర్ఎస్ పార్టీకి సమాధానం చెప్పలేక ఆఖరికి అసెంబ్లీలో కూడా ప్రశ్నించే గొంతులు ఉండొద్దనే ఉద్దేశంతో గవర్నర్ ప్రసంగంపై ప్రసం గిస్తున్న మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నా మని తెలిపారు. గవర్నర్ ప్రసంగంపై ప్రసంగిస్తున్న జగదీశ్ రెడ్డి కేవలం 6 నిమిషాలు మాత్రమే అసెంబ్లీ లో మాట్లాడడం జరిగిందని, ఈ ఆరు నిమిషాలు కేవలం రైతుల గురించి రైతు సమస్యల గురించి మాత్రమే ప్రస్తావించారు. అయి నా కూడా ఆ ప్రశ్నల కు జవాబు లేక అక్రమంగా జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసి ప్రశ్నించే గొంతులను నొక్కాల ను ఉద్దేశంతోనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతు న్నారు ప్రస్థావిం చారు. భారత దేశంలో అట్టర్ ఫ్లాప్ అయిన ముఖ్యమంత్రి ఎవరంటే రేవంత్ రెడ్డి మాత్ర మే అలవి గాని హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ అమలు చేయకు ండా ఈరోజు సిగ్గు శరం లేకుండా ఘన పూర్ వస్తుండు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలగొ డతా అన్నది కడియం శ్రీహరీ. రేవంత్ రెడ్డి ఏమన్నా రంటే ఎవరైతే పార్టీకి రాజీనామా చేయకుండా పార్టీ ఫిరాయిస్తారో వాళ్లను రాళ్లతో కొట్టి చంపండి అని అన్నారు. ఆ కార్యక్రమానికి నేనే ముందుంటా అని కూడా అన్నారు. ఇప్పుడు మరి అదే పార్టీ మారిన కడియం శ్రీహరితో సభ పెట్టడానికి వస్తున్న రేవంత్ రెడ్డి ముందు నువ్వు అన్నట్టు కడియం శ్రీహరికి శీల పరీక్ష చేసి, మొదట రాయి నువ్వు వేస్తే, మిగతా రాయిలన్నీ వేయడానికి మా బిఆర్ఎస్ శ్రేణులంతా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి, కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలను మోసం చేయడానికి తూతూ మంత్రంగా ఎస్టిమేషన్ కాపీలు, శంకుస్థాపనలు చేసి పోదామని అనుకుంటున్నారు. చేతిలో చిల్లి గవ్వలేదు. కనీసం ఎంప్లాయిస్ కి పెన్షన్ ఇచ్చే పరిస్థితి లేదు, గ్రామాల లో ఉన్న గ్రామ సిబ్బందికి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ ఒక్క పని కూడా ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదు ఒక్క పని కూడా జరగలేదని రాజయ్య దుయ్య బెట్టారు. ఒక్క పైసా బిల్లు ఇవ్వలేదు. ఈ రోజు స్పీకర్ ప్రసాద్ కి విజ్ఞ ప్తి చేస్తున్నాం. మీరు ఒక రాజ్యాంగ పరిధిలో ఉన్న స్పీకర్ పాత్రలో ఉన్నారు పది నెలలు గడిచిన కూడా మీరు పార్టీ ఫిరాయి ంపులపై ఎటువంటి నిర్ణయము తీసుకోలేదు. రాజ్యాంగ పరిధిలో పనిచేస్తానని మా ట ఇచ్చిన మీరు ఇన్ని రోజులు గడ చిన ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం దారు ణం. సుప్రీంకోర్టు ఇప్పటికే స్పీకర్ కి మరియు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి ంది. వాళ్ళు 22వ తారీకు వరకు వాళ్ళ సమాధానం చెప్పాలి మరి ము ఖ్యంగా ఈ పదిమంది ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నా రనేది సుప్రీంకోర్టుకు సమాధానం చెప్పాల్సిన అవస రం ఉందన్నారు. కడియం శ్రీహరి నువ్వు కాంగ్రెస్ పార్టీలో ఉన్నావా బీఅర్ఎస్ పార్టీలో ఉన్నా వా అని సమాధానం చెప్పి ఆ తర్వాత రేవంత్ రెడ్డి సభకు వెళ్ళు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా వాళ్ళ చెమటోడ్చి కష్టపడి నిన్ను గెలిపిస్తే నీ బిడ్డ స్వార్థం కోసం పార్టీ మారి మోసం చేసిన చరిత్ర నీది. కడియం శ్రీహరి నీకు కచ్చితంగా స్టేషన్ ఘనపూర్ లోనే రాజకీయ సమాధి కట్టి తీరుతాం అని హెచ్చరించారు. బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమం

**-ముఖ్యఅతిథిగా తహసీల్దార్ వెంకటస్వామి**





**పర్వతగిరి,,మార్చి, 15(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పర్వతగిరి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు ఆధ్వర్యంలో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తాసిల్దార్ వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్యోన్యత భావం తో ఉండరాదని విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు, జీవన నైపుణ్యాలపై అవగాహన ముఖ్యమని తెలిపారు. పరిశీలకులుగా రిటైర్డ్ గణిత మాస్టారు రమేష్ మాట్లాడుతూ స్ఫూర్తి కార్యక్రమం ద్వారా పది అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థి దశ నుంచే బాల బాలికలు జీవన నైపుణ్యాలను కలిగి ఉండాలని తద్వారా క్రమశిక్షణతో కలిగిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అందుకు తగినట్లుగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదవ రోజుకు చేరుకున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష



**భూపాలపల్లి బ్యూరో మార్చి 15 (ప్రజా జ్యోతి)**
మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష 5వ రోజు చేరుకోగా మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో మేమునూరి జక్కయ్య పాల్గొనగా నిరసన కార్యక్రమం కొనసాగించరు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు 11% వర్గీకరణ అమలు చేయాలని అదే కాకుండా రాష్ట్రంలో ఇప్పటివరకు అమలు చేసిన నియమాకాలకు వర్గీకరణ వర్తించేలా చూడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఉందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే మాదిగ లకు రావలసిన వాటిని ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్, వేమునూరీ జక్కయ్య మాదిగ, యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, చకినరపు చందు, బెల్లంపల్లి మల్లేష్, చింతకుంట సదనందం, చింతకుంట రాము, బెల్లంపల్లి జాషువ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో రైతులు,ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**-కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు**

**మరిపెడ,,మార్చి, 15(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల పాటు ఎండల తీవ్రత అధికంగాఉండనున్నట్లు రాష్ట్ర వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో రైతాంగం,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ క్షేత్రాలకు పనుల కోసం వెళ్లే రైతులు కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలని కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు సూచించారు. శనివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా రైతులు ఉదయం సాయంత్రం వేళల్లో మాత్రమే వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లాలని సూచించారు. మరో మూడు రోజులపాటు ఇదే విధంగా వాతావరణం ఉంటుందన్న నేపథ్యం లో ముందస్తు జాగ్రత్తలు అవసరం అన్నారు. పంటలకు సంబంధించి వ్యవసాయ అధికారులు సూచించిన సలహాలు పాటించాలని,ఎండ సమ యాల్లో విద్యుత్ మోటార్లు ఎక్కువ సమయం



నడిపించడం వల్ల కాలిపోయే ప్రమాదం ఉంద న్నారు. అత్యవసర సమయాల్లో పొలం పనులకు రైతులు, వ్యవసాయ కూలీలు,ప్రజలు శరీరానికి సరిపడా నీటిని తీసుకోవాలని సూచించారు.

# కోటగుళ్ళు దేవాలయంలో భూపాలపల్లి సిఐ నరేష్ పూజలు



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 15**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, శ్రీ భవాని సహిత గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సీఐ నరేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టు ప్రహరీ గోడను నిర్మించాలని ఎంపీ బలరాం నాయక్ కు వినతిపత్రం అందజేత

**- డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు మాలోత్ శాంతి కుమార్**



**గార్ల,మార్చి 15 ( ప్రజా జ్యోతి)**
గార్ల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టు ప్రహరీ గోడ మంజూరు చేయాలని డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు మాలోత్ శాంతి కుమార్,జిల్లా యూత్ నాయకులు యాకూబ్ పాషా లు శనివారం ఎంపీ బలరాం నాయక్ గారికి వినతి పత్రం చేశారు. ఈ సందర్భంగా శాంతి కుమార్,యాకూబ్ పాషా మాట్లాడుతూ...ప్రహరీ గోడ లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పందులు, కుక్కలు జంతువులు సంచరిస్తున్నాయని దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని మీ ద్వారా తెలియజేస్తున్నామని వారు అన్నారు. అదేవిధంగా యస్.సి,బాలి కల హాస్టల్ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలి. మండల కేంద్రంలో సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని, పార్లమెంట్లో విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయింపు చేసే విధంగా మాట్లాడాలని వారు అన్నారు.

# పట్టాభి సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం లగ్నపత్రికను అందజేత



**గణపురం ప్రజాజ్యోతి మార్చి 15**
గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అదేవిధంగా ఏప్రిల్ 6 ఆదివారం జరగబోయే శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ్ మహోత్సవ లగ్న పత్రికను వేద పండితులు గోవర్ధన దుర్వాస చార్యులు ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది అదేవిధంగా గణపురం వాస్తవ్యులు రిటైర్డ్ టీచర్ అనగాని నరహరి గారు ఆలయ అభివృద్ధి కొరకు 5116 రూపాయలను ఆలయ అధ్యక్షులకి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా పూనెం రాంబాబు



**వాజేడు, మార్చి 15, ప్రజాజ్యోతి:**
నూగూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. చర్ల మండల కేంద్రంలోని ఏఎంసీ కార్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. చర్ల, నూగూరు వెంకటాపురం ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇర్పా శ్రీనివాసరావు ను ఎన్నుకొనగా, వైస్ చైర్మన్ గా వాజేడు మండలానికి చెందిన పూనెం రాంబాబు ను నియమించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలో వాజేడు, వెంకటాపురం, చర్ల తదితర మూడు మండలాలు ఉండగా వెంకటాపురం, వాజేడు మండలాలు ములుగు జిల్లాలో కొనసాగుతుండగా, చర్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వుంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో వాజేడు మండలం నుండి ముగ్గురికి చోటు కల్పించారు. బి.చంద్రయ్య, ఆలం సత్యనారాయణ, పోశెట్టి గౌరయ్య లు పాలకవర్గం మెంబర్లుగా ప్రమాణస్వీకారం చేశారు.

## బీఆర్ఎస్ పార్టీ తరపున లక్కిశెట్టి ఏసు కుటుంబానికి ఆర్థిక సహాయం



**వాజేడు, మార్చి 15, ప్రజాజ్యోతి:**
మండలంలోని సుందరయ్య కాలనీ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు అనారోగ్యంతో అకాల మృతి చెందగా శనివారం వారి స్వగృహంలో దశదినకర్మల కు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి హాజరై కుటుంబ సభ్యులకు పార్టీ తరపున 8 వెల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బీఆం ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాయం జానకిరమణ, నాంపల్లి లక్ష్మీనారాయణ, ముత్తే బోయిన గిరిబాబు, మొడెం నాగరాజు, పొడపాటి ముత్తయ్య, దనిశెట్టి కేదారేశ్వర్, ముత్తేబోయిన శ్రీను, స్థానిక బీఆర్ఎస్ నాయకులు,పాల్గొన్నారు.

## వలస కూలీలకు వడదెబ్బపై అవగాహన



**వాజేడు, మార్చి 15, ప్రజాజ్యోతి:**
మిర్చి తోటలలో పనిచేస్తున్న వలస కూలీలకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చెరుకూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోగల వలస కూలీలకు వడదెబ్బ తగిలినప్పుడు లక్షణాల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. వడదెబ్బ తగిలినప్పుడు లక్షణాలు తలనొప్పి, జ్వరం, కళ్ళు తిరగడం, వాంతులు, విరోచనాలు, తికమక కావడం, గుండె వేగంగా కొట్టుకోవడం, మూత్రం పసుపు రంగులో రావడం వంటి లక్షణాలతో చర్మం మీద ఎటువంటి చెమట లేకుండా చర్మం ఎర్రగా కందిపోయి ఉంటే వెంటనే వడదెబ్బ అని గుర్తించి దగ్గరలో ఉన్న వైద్య కేంద్రానికి వచ్చి చికిత్స తీసుకోవాల్సిందిగా వలస కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ వేణుగోపాలకృష్ణ, ఎంఎల్ హెచ్ పి. నవీన్, ఆశ కార్యకర్తలు,పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుకోవాలి

**-మరిపెడ టీఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్**



**మరిపెడ,మార్చి15(ప్రజాజ్యోతి)**
విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తల్లిదండ్రులు,గురువుల ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకెళ్లాలని మరిపెడ టీఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్లో పేరెంట్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సెస్సీ తర్వాత విద్యార్థులు ఏది చదవాలనే అంశంపై విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా ఇటీవల విద్యార్థులు విహార యాత్రకు వెళ్లిన వింతలు, విశేషాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రు లు ఎన్నో ఆశయాలతో పిల్లల చదువుకు నానా ఇబ్బందులు పడతారని, వారి ఆశయాలు నెరవేర్చే విధంగా భాగా చదువుకొని ప్రయోజకులు కావాలన్నారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న సబ్జెక్టు ఎంచుకొని చదువుకునేల వారిని ప్రోత్సహించాలే తప్పా మనం అది చదువు, ఇది చదువు అని వారికి ఇష్టం లేని సబ్జెక్టును బలంతగా రుద్దవద్దన్నారు. ఎస్సెస్సీ పరీక్షలు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తల్లిదండ్రులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ పేరెంట్స్ కమిటీ మాజీ అధ్యక్షుడు గండి విష్ణు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కళలను, కళాకారులను ప్రోత్సహించాలి



చైతన్యకళాసమాఖ్యఅధ్యక్షులు ఉమ

**తొర్రూరు, ,మార్చి, 15(ప్రజాజ్యోతి):**
చైతన్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ నుండి ఐదు రోజుల పాటు నిర్వహించిన13వ జాతీయస్థాయి తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలు ఫలితాలను శుక్రవారం రాత్రి జరిగిన ముగింపు సమావేశంలో ప్రకటించారు. ఈ సమావేశం లో సమాఖ్య అధ్యక్షులు మన్నూరు ఉమా మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా వివిధ సామాజిక అంశాలపై ప్రజల్లో చైతన్య కలిగించామని నాటిక పోటీలను దాతల సహకారంతో కళా పోషకుల ప్రోత్సాహంతో నిర్వహించడం జరుగుతుందని, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపు తున్నామని అన్నారు. న్యాయ నిర్నెతలు శశిమోహన్ అమరేంద్ర లు పోటీల ఫలితాలను ప్రకటించారు. ఉత్తమ ప్రదర్శనగా అభినయ్ ఆర్ట్స్ గుంటూరు వారి ప్రదర్శించిన ఇంద్రప్రస్థం నాటిక గెలుపొందింది ద్వితీయ ప్రదర్శనగా గోదాడ క్రియేషన్స్ హైదరాబాద్ వారు ప్రదర్శించిన మూల్యం నాటిక ద్వితీయ స్థానంలో నిలిచింది.ఇదే ప్రకారంగా ఉత్తమ దర్శకుడు చైతన్య కళాభారతి కరీంనగర్ ప్రదర్శించిన ఖరీదైన జైలు దర్శకుడు మంచాల రమేష్, ఉత్తమ రచయిత ఇంద్రప్రస్తం నాటిక రచయిత స్నిగ్ధ ఉత్తమ నటుడు ఆనంద్ పాత్రధారి వెంకట్, ఉత్తమ నటి మూల్యం నాటికలు జయతి పాత్రధారి జ్యోతి రాగ్ భీశెట్టి, ఉత్తమ ప్రతి నాయ కుడు జనరల్ బోగీలు నాటికలో సీఐ పాత్రధారి గోపరాజు విజయ్ ఉత్తమ హాస్యనటి మా ఇంట్లో మహాభారతం నాటికలు అన్నపూర్ణ పాత్రధారి జ్యోతి రాణి, ఉత్తమ క్యారెక్టర్ నటి జనరల్ బోగీలు సురభి ప్రభావతి, ఉత్తమ క్యారెక్టర్ నటుడు ఇంద్ర ప్రస్తుతం నాటికలో సర్వేశ్వరరావు పాత్రధారి ఎన్ రవీందర్ రెడ్డి ఉత్తమ సహాయ నటి కిడ్నాప్ నాటికలు వసుంధర పాత్రధారి అమృత వర్షిణి ఉత్తమ సహాయం భాగి శివ శంకర శాస్త్రి ఉత్తమ బాల నటుడు నాటికలు ఉదయ్ పాత్రధారి చిరంజీవి లోకేష్, ఉత్తమ రంగాలంకరణ ఇంద్రప్రస్థం ఫణి భీమ్ ఉత్తమ అహర్యం మా ఇంట్లో మహాభారతం ఉత్తమ సంగీతం ఇంద్రప్రస్థ లీలామోహన్, జ్యూరీ అవార్డులు స్వేచ్ఛ నాటికలో సురభి లలిత,ఖరీదైన జైలు నాటికలో శోభారాణి కి శాలువాలు అందజేశారు. ఈ యొక్కబహుమతులను సభ్యులకు అందజేశారు. ఇక నాటిక పోటీలకు బహుమతి ప్రదాతలుగా నగదు, ఇతర ప్రోత్సకాలను అందించిన ప్రతి ఒక్కరికి అధ్యక్ష కార్యదర్శులు మన్నూరు ఉమా ,సుంకరనేని పినాకపాణి, తెలిపారు. ఈ కార్యక్రమం లో అతిథులు, సర్వి వెంకన్న పనస మధు, మంగళంపల్లి శ్రీనివాస్, ఉదయశ్రీ కళానికేతన్ కళాకారులు,సమాఖ్య కోశాధికారి గడల శ్రీనివాస్, బుదారపు శ్రీనివాస్, ఇమ్మడి రాంబాబు, ఎల్ వెంకట్ రెడ్డి గాండ్ల వెంకన్న, రవి ఎం రమేష్, గట్టు నవీన్, జనార్దన్ రాజు, శ్రీశైలం పాల్గొన్నారు. ఉత్తమ ప్రేక్షక అవార్డుకు దంతాలపల్లి డీఆర్ డీఏ ఏపీఎం సంగ ఉపేందర్ ఎంపికయ్యారు.

# ఎండుతున్న పంటలు పట్టించుకొని ప్రభుత్వం

**ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ**



**టేకుమట్ల ,మార్చి, 15(ప్రజాజ్యోతి):**
రాష్ట్రంలో సాగు నీరు లేక,భూగర్భ జలాలు అడగంటిపోయి పంటలుఎండిపోతు న్నాయని, ఎండిపోతున్న పంటలు చూసి అన్నదాతలుఎ నైరాశ్యంలో ఉన్నారని. ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు .ఈ సందర్భంగా వారు టేకుమట్లమండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామ రైతులకు చెందిన వరి పంటల నుపరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో సాగునీరు లేక రైతన్నలుగోసప డుతున్నారని,చలివాగు, మానేరువాగులో నీరు లేక పొట్టదశలో ఉన్న పంటపొలాలుఎండిపోయే దశలోఉన్నాయని, ఆరుగాలం కష్టపడి పని చేసిన రైతులు ప్రస్తుతం దిక్కుతోచని పరిస్థితి లో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ప్రాంత రైతుల కోసం డిబిఎం38 కెనాల్ ద్వారానీరు అందించి పంటలను కాపాడాలని రైతులు మొర పెట్టుకున్న ప్రభుత్వం,అధికారులు స్పందించడం లేదని, చలివాగు,మానేరువాగుల్లో కి నీరువదలక పోతే రైతులకుఆత్మహత్యలే శరణ్యం అని, ఇకనైనా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులుస్పందించి నీరు విడుదల చేసే విధంగాచర్యలు తీసుకోగ లరని కోరారు. రైతులు గజ్జి రాజయ్య, ఇచ్చంతుల రాజకుమార్,మోద ప్రభా కర్,పెద్దవేణి రమేష్,ఇప్పకాయల శ్రీనివాస్, కొమ్మెర రవీందర్,కొమురయ్య పాల్గొన్నారు...20

## ఘనంగా కాన్సిరాం 91వ. జయంతి వేడుకలు



**భీమదేవరపల్లి మార్చ్ 15 ప్రజాజ్యోతి**
తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కాన్సిరాం 91వ జయంతి వేడుకలు కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ దగ్గర ఘనంగా నిర్వహిం చారు. శనివారం కాన్సిరాం జయంతి వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం మాట్లాడుతూ కాన్సిరాసేవ లను అంబేద్కర్ బావజలను గుర్తు చేస్తూ ఆయన జీవిత చరిత్రను భారతదేశ దిశ దశ ప్రభావం పై వారు కొనియాడారు. మహనీయుల ఆశయా లపై కాన్సీ రా ఆశయాలను బీసీ .ఎస్సీ .ఎస్టీ. మైనార్టీల ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్మకంటి దయాకర్ , జిల్లా కన్వీనర్ నమిన్ల రవీందర్,జిల్లా నాయకులు పున్న సమ్మయ్య కొల్లూరు సుమంత్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడ్డోల్లకి అవమానం! సవాల్ విసిరిన పెద్ది క్రిష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పుల, ,మార్చి, 15(ప్రజాజ్యోతి):**

: పండగ పూట కాంగ్రెస్ ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఎమ్మెల్యే వర్సెస్ పెద్ది వర్గీయుల మధ్య జరిగిన తోపు లాటలో ఒక్కసారిగా గ్రామంలో టెన్షన్ వాతావరణం ఏర్పడింది. ప్రతి సంవత్సరం ప్రశాంతంగా జరిగే స్వామి కళ్యాణ మహొత్సవం ఈ సారి లొల్లిలతో మొదలైంది. అసలు ఏం జరిగింది? కాంగ్రెస్ పార్టీ కి దగ్గరుండి గెలిపించిన పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ తమ సొంత పార్టీ నాయకు రాలు పై ఎందుకు తిరగబడుతు న్నారు? నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రెండుగా చిలిపోవడానికి కారణాలేంటి? అసలు ఈ గొడవ ఎందుకు జరిగిందో తెలుసుకు ందాం! జనగామ జిల్లా పాలకుర్తి నియోజక వర్గంలోని దేవరుప్పుల మండలంలో ఉన్న పోట్టిగుట్ట తండా గ్రామంలో ఉన్న గుట్టపై అత్యంత పవిత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉంది. ఆ గుట్టపై ఉన్న గుహలో లక్ష్మినరసింహ స్వామీ కొలువై ఉన్నారు. అయితే ప్రతి సంవత్సరం హెూళీ పండుగ రోజు నుంచి జాతర జరుగుతుంది. ఈ జాతర ప్రారంభం కాకముందు స్వామి వారికి కళ్యాణం చెయ్యడం కోసం తరతరాల నుంచి వస్తున్న ఆచారం ప్రకారం ఉమ్మడి కడవెండి గ్రామం నుంచి స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, అక్షింతలను తీసుకువస్తారు. సంప్రదాయం ప్రకారం అధికార ంలో అన్న ఎమ్మెల్యే లను, నాయకులకు ఆహ్వాని స్తారు వానకొండయ్యా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం కమిటీ చైర్మన్లు, సభ్యులు. అయితే ఎమ్మెల్యే యశ్వస్విని ఝాన్సీ రెడ్డి లను ఆహ్వానించినట్టే మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ని కూడా ఆహ్వానించారు కమిటీ సభ్యులు. కమిటీ ఆహ్వాన మేరకు వచ్చిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలు అలాగే పెద్ది కృష్ణమూర్తి గౌడ్ స్వామి వారి




కళ్యాణ మహొత్స వానికి పట్టు వస్త్రాలు ,అక్షింతలు, తలంబ్రాలు లను ఊరేగింపుగా ఎమ్మెల్యే తీసుకొస్తున్న కార్యక్రమంలో పెద్ది పాల్గొన్నారు. అయితే శుక్రవారం నిర్వహించిన ఆ ఊరేగింపులో తోపులాటలు జరిగాయి. ఆ స్వామి వారి కళ్యాణ మహొత్సవంలో భాగం పంచుకు ంటామని మేము కూడా అక్షింతలను తీసుకొస్తామని పెద్ది వర్గీయులు చెప్పగా పక్కన ఉన్నవాళ్లు నెట్టేయ్యడంతో మమ్మల్నే నెట్టేస్తారా అంటూ పెద్ది వర్గీయులు ఊరేగిం పును అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఎమ్మెల్యే వర్గీయులకు వర్సెస్ పెద్ది వర్గీయులకు మధ్య ఘర్షణలు దారి తీసింది. అక్కడే ఉన్న సీఐ మహేందర్ రెడ్డి ఎస్సై సృజన్ కుమార్ పోలీసుల బృందం రంగంలో దిగి రెండు వర్గీయుల మధ్య జోక్యం చేసుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. కళ్యాణం పూర్తయ్యే వరకు ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ భద్రత ల మధ్య కళ్యాణ మహొత్సవం విజయవంతంగా పూర్తయింది. ఏ మాటకు ఆ మాట కష్టపడ్డోడికి పుట్టెడు కష్టాలంటే ఇదేనేమో. పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వ్యక్తికి అవమానం చేసినట్టు అయిందని స్థానికులు అంటున్నారు. ఈ విషయం పై పెద్ది స్పందిస్తూ రజాకార్ల దౌర్జ న్యాలకు వ్యతిరేకంగా పోరాటా లు చేసి దోపిడీ దారులను అరికట్టి తరిమికొట్టిన దొడ్డి కొమరయ్య స్థూపం నుంచి సవాల్ విసురుతున్న గుట్టను కాపాడడానికి తలంబ్రాలు మోస్తున్నారా? లేక గుట్టను కతం చేయడానికి తలంబ్రాలు మోస్తున్నారా? పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లను ప్రశ్నించారు కరుడుగట్టిన కాంగ్రెస్ వాది పెద్ది కృష్ణమూర్తి గౌడ్. గత ప్రభుత్వంలో వాన కొండయ్య లక్ష్మీ నరసింహ స్వామి గుట్టను నామరూపాలు లేకుండా చేయాలని ఆలోచనతో గ్రానైట్ పర్మిషన్ తీసుకుని ఆ యొక్క పర్మిషన్ ను కడవెండి గ్రామ ప్రజలతోటి వాన కొండయ్య గుట్టను కాపాడాలనే నాయకులం అందరం కలిసి అడ్డుకోవడం జరిగిందనీ కానీ ఈ ప్రభుత్వంలో కూడా వాన కొండయ్య గుట్టను రక్షించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చామని అన్నారు. గుట్టను రక్షించాలని అనుకునే వారిని పోలీసులతో అరికడుతున్నారు. గుట్టను దోపిడీ చేయాలనుకునే వారిని స్థానిక ఎమ్మెల్యే మరియు పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి లు వెంటబెట్టుకొని తిరుగుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించడం లేదని అన్నారు .స్థానిక ప్రజలతోటి ముందుకు వెళ్లి వాన కొండయ్య గుట్టను కాపాడుకుంటామని ఎన్ని ఆటంకాలు వచ్చిన వెనకడుగు వేసేదే లేదని పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఎమ్మెల్యే ను సవాల్ చేస్తూ మాట్లాడారు.

## మూతబడిన శివాలయం వద్ద పిచ్చి మొక్కలను తొలగించిన యువకులు



**వాజేడు, మార్చి 15, ప్రజాజ్యోతి:**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని నాగారం గ్రామంలో 1976లో శివాలయాన్ని నిర్మించారు. ఈ శివాలయం పదహారేళ్లగా మూతపడడంతో ఆలయం చుట్టూ ప్రక్కల పిచ్చి మొక్కలు, భారీ వృక్షాలు, చెత్తా, చెదారంతో అపరిశు భ్రతగా ఉండడంతో నాగారం గ్రామానికి చెందిన యువకులు శుభ్రం చేసేందుకు శనివారం శివాలయంలో శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. 50 ఏళ్ల చరిత్ర కలిగిన శివాలయం మూతపడటంతో పదహారేళ్లుగా శివరాత్రి రోజున కళ్యాణానికి నోచుకోవడం లేదని, ఇకనైనా దేవాదాయ శాఖ, అధికారులు చొరవ తీసుకొని ఈ ఆలయాన్ని తెరిపించాలని గ్రామస్తులు, మండల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఓలేటి పవన్, మాసారపు అశోక్, ఎస్ కే సన్ని, బద్దెల నాగేంద్ర, దేవులపల్లి హరిబాబు, ముత్యాల చందు, తంగేళ్లపల్లి సిద్దు, చింత శ్యామల, పోలిశెట్టి రోహిత్, ఓలేటి జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యగోటి తలంబ్రాల శోభ యాత్ర



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 15**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం ధర్మ రావు పేట గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల శోభయాత్ర అంగరంగ వైభవంగా గ్రామ నలువీధులలో విజయవంతం జరిగింది 41 రోజులుగా గోటి తలంబ్రాల కార్యక్రమం ఒక మహా దీక్ష లాగా ఒక యజ్ఞముల పూర్తి చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వందలాదిమంది స్వచ్ఛందంగా పాల్గొని కోలాట ఆటపాటలతో పిల్లలు పెద్దలు అందరూ ఐకమత్యంగా గోటితలం రాల శోభయాత్ర జరిగింది ఈ గోటి తలంబ్రాల కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించినటు వంటి దాతలు జయశంకర్ జిల్లా మిల్లు అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కోరి రవి ములుగు జిల్లా రైస్ మిల్లర్ ఆరే సమ్మయ్య అక్క పెల్లి రామకృష్ణ మంతుర్తి భద్రయ్య దూడ సతీష్ చేయూతనిచ్చి మాకు వారంత సహాయ సహకారాలు అందించారని శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.

## టౌన్ ప్రెసిడెంట్‌గా సదానందం



**భూపాలపల్లి బ్యూరో మార్చి 15**

**(ప్రజా జ్యోతి)**

మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను ఏర్పాటు చేయడానికి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి సూచన మేరకు మహాదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో చింతకుంట్ల సదానందం ను మహదేవపూర్ టౌన్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వర్గీకరణ సాధనలో భాగంగా మండలంలో నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నటువంటి వారికి క్రియాశీలక బాధ్యతలు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. మాదిగ యువసేన మండల అధ్యక్షుడు మంథని రవితేజ, లింగాల సుశాంత్ తదితరులున్నారు.

## ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం




**వరంగల్ బ్యూరో, మార్చి 15 (ప్రజాజ్యోతి):**

ఘనంగా ప్రపంచ వినియో గదారుల హక్కుల దినోత్సవం జరిపారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిర ంలో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ప్రపంచ వినియోగదారుల హక్కుల 2025 దినోత్సవాన్ని స్థిరమైన జీవనశైలికి ఒక సరైన పరివర్తన అనే అంశంపై వినియోగ దారులను చైతన్య పరచుటకు ఐక్యరాజ్యసమితి ఎంపిక చేసిందన్నారు. ఇండస్ట్రియ లైజేషన్ గ్లోబలైజేషన్ వల్ల వచ్చిన సమస్యలను అధిగమించినట్లయితే సుస్థిరమైన జీవితం సాగించ వచ్చని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ముప్పు కలిగించడం తోపాటు ప్రజల ఆరోగ్యానికి హానికరమని, ప్లాస్టిక్ వాడటం వల్ల క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులు సంభవించి మరణించారని పేర్కొన్నారు. వినియోగదారుల హక్కుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వినియోగదారులకు అవగాహన కల్పించడంలో భాగంగా ఆరోగ్యపరమైన జీవితం సాగించడానికి ప్రతిరోజు చేయాల్సిన వ్యాయామం ప్రాముఖ్యతను కూడా వివరించా లన్నారు. స్థిరమైన జీవనశైలికి మారడం అంటే పర్యావరణం సమాజం, ఆర్థిక వ్యవస్థల పట్ల బాధ్యతతో వ్యవహరించి భవిష్య తరాల కోసం ఒక మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడమే అని అన్నారు. స్థిరమైన జీవన శైలికి మారడానికి పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులను వాడాలని, స్థానిక మరియు తాజా ఆహారాన్ని వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా జాతీయ కమిషన్ సభ్యులు నరసింహారావు, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, ఎం వి ఐ శోభన్ బాబు, ఎన్పీడీసీఎల్ ఎస్సీ గౌతమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, డిసిఐసి, డీసీపీసీ అధ్యక్షులు రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, జిల్లా చౌక ధరల అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, జిల్లా ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీస్ అధ్యక్షులు, సభ్యులు, పెట్రోల్ బంక్ అసోసియేషన్ అధ్యక్షులు లు పాల్గొన్నారు. 28

## రాష్ట్ర పండుగగా మొల్ల జయంతిని ప్రకటించాలి

-రాష్ట్ర కార్యనిర్వణ కార్యదర్శి ఆవునూరి రామన్న





**పర్వతగిరి,మార్చి15(ప్రజాజ్యోతి )**

తొలి తెలుగు కవయిత్రి కుమ్మర ఆడబిడ్డ, మొల్ల జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆవునూరి రామన్న తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పర్వతగిరి మండల కేంద్రంలో మాట్లాడుతూ కవయిత్రి మొల్ల జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేసిందని, శనివారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, కలెక్టరేట్లు, రాష్ట్ర సచివాలయంలో మొల్ల జయంతిని నిర్వహిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ కడప జిల్లాలోని బద్వేలు ప్రాంతానికి చెందిన మొల్ల 16వ శతాబ్దపు కవయిత్రి అని, మొల్ల రామాయణం ఎంతో ప్రసిద్ధి చెందిందని, కుమ్మర్లలను గుర్తించి కవయిత్రి మొల్లమాంబ జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలని కోరారు.

## గిర్నిబావి వద్ద కాల్పులు జరగలేదు..!

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**సంగెం,గీసుగొండ,మార్చి15(ప్రజాజ్యోతి):**



కొమ్మాల జాతర సందర్బంగా గిర్నిబావి ప్రాంతంలో ప్రభ బండ్లను వరుస క్రమంలో తరలి వెళ్లే క్రమంలో కొంత మంది వ్యక్తులు అత్యుత్సాహం ప్రదర్శించడంతో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల ఆదేశాలను పాటించకుండా సదరు ముందుకు వెళ్లే క్రమంలో పోలీసులకు ప్రభ బండ్లను తరలించే వారి మధ్య తోపులాట మాత్రమే జరిగిందని పోలిస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. అంతేకాని ఈ సంఘటనలో ఎలాంటి పోలీస్ కాల్పులు జరగలేదని కొన్ని ప్రచార మధ్యామాల్లో ఈ సంఘటనలో కాల్పులు జరిగినట్లుగా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారని ఎవరైనా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో వార్తలు సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెట్టిన,వార్తలు రాసిన వారి పై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

## అన్నారం గ్రామంలో ప్రజా ప్రతిధుల ఆగడాలు..

**-నిద్రావస్థలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల అధికారులు**



**పర్వతగిరి, మార్చి 15 (ప్రజాజ్యోతి)**

పర్వతగిరి మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ యాకుబ్ షావాలి దర్గా గ్రామానికి చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధులు భూకబ్జాకు పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మండల మాజీ అధ్యక్షుడు గొడుగు భిక్షపతి ఏకంగా చెరువు పరిధిలోని భూమిని ఆక్రమించాడు. అన్నారం షరీఫ్ లోని ఎఫ్ టీఎల్ (ఎస్.ఎన్ 485/4) నంబర్ లో రాత్రికి రాత్రే మట్టి పోసి చదును చేసేశాడు. అంతే కాకుండా రేకులు వేసి నిర్మాణానికి సైతం పూనుకున్నాడు. ఈ స్థలం చెరువు పరిధిలోని ఉండడం వల్ల ఎవరూ అడగరని ఏకంగా ఫంక్షన్ హాల్ నిర్మించే పనిలో ఉన్నట్టు స్థానికులు చెబుతున్నారు. మరొక వ్యక్తి తన స్వార్థం కోసం అసైన్డ్ (ప్రభుత్వ) భూమి సర్వే నెంబర్ 489 లో ఇల్లు నిర్మాణం చేపట్టారు. గమనించిన అధికారులు చొరవ తీసుకొని జిల్లా సర్వేయర్ తో పూర్తిస్థాయిలో సర్వేలు చేయించి ప్రభుత్వ భూమిలో కట్టారని నిర్ధారించి మార్కింగ్ చేసి కూల్చాలని నిర్ణయానికి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇంత వరకు పట్టింపు లేకుండా మండల అధికారులు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చెరువు పరిధిలోని భూమి, అసైన్డ్ భూమిలో నిర్మించిన కట్టడాలను ఆక్రమణకు గురి కాకుండా చేయాలని స్థానికుల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. 54

## ముచ్చర్లలో కాంగ్రెస్ కార్యకర్త మృతి

**-పరామర్శించిన నాయకులు**



**హసన్ పర్తి, మార్చి-15(ప్రజాజ్యోతి):**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సంద్ర సారయ్య అనారోగ్యంతో మరణించగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే అన్న గారైన కాంగ్రెస్ నాయకులు కేఆర్ కృష్ణమూర్తి నేడు వారి నివాసానికి వెళ్ళి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కేఆర్ ప్రసన్న కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్, కరుణాకర్, భరత్, జగన్, మొగిలి, రాజు శ్రవణ్, సంపత్, కన్నయ్య, జితేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు....

# నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం ఎమ్మెల్యే కడియం

**-ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే నా లక్ష్యం**
**-సంవత్సర కాలంలోనే 800 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు**
**-రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు రాలేదు**
**-50వేల మందితో భారీ బహిరంగ సభ**



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 15 ( ప్రజాజ్యోతి ) :**

– తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో నేడు 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం 12:00 గంటలకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం శివునిపల్లి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా 50 వేల మందితో భారీ కృతజ్ఞత సభను నిర్వహిస్తున్నట్లు, ఈ సభను నియోజకవర్గ ప్రజలు, మహిళలు, రైతులు, యువకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. శంకు స్థాపనలు చేయనున్న అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి అయి అగ్రిమెంట్లు కూడా అయ్యాయని, శంకుస్థా పన చేసిన వెంటనే పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ప్రారంభం అయిన పనులను 18 నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల పైచిలుకు నిధులు కేటాయించారాని, ఇంత పెద్ద మొత్తంలో ఏ నియోజకవర్గానికి నిధులు మంజూరు కాలేదని ఇది స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం ప్రేమకు నిదర్శనమని తెలిపారు. 200 కోట్ల రూపాయలతో జాఫర్గఢ్ మండలం కోనాయిచలం శివారులో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్. స్టేషన్ ఘనపూర్ లో 46 కోట్లతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన. 148 కోట్ల స్టేషన్ ఘనపూర్ నుండి నవాబు పేట వరకు దేవాదుల కోట్లతో కెనాల్ సీసీ లైనింగ్ నిర్మాణం. 26 కోట్లతో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా 22 శాఖలకు సంబంధించిన కార్యాలయాలతో నిర్మించనున్న రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్. 50 కోట్లతో పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని అంతర్గత రోడ్ల నిర్మాణం. 30 కోట్లతో డిగ్రీ కళాశాల. 10 కోట్లతో కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనాలు. ఆర్ అండ్ బి రోడ్ల వెడల్పు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం 250 కోట్ల రూపాయలు. 35 కోట్లు ఇంటర్నల్ డ్రైనేజీ, మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు 100 కోట్లు. 15 కోట్లతో ఘనపూర్ నుండి తాటికొండ మీదుగా మల్లన్న గండి వరకూ పి ఆర్ రోడ్ల నిర్మాణం. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే కాదనకుండా నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికి భారీ జన సమీకరణతో కృతజ్ఞతలు తెలపనున్నట్లు వెల్లడించారు. కావున ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సభలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 800 వందల మంది పోలీస్ బందోబస్త్ తో భద్రతా ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని, సభకు తరలి వచ్చే వారికి అధికారులు వాటర్, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ పాకెట్లు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 18 నెలలు కాలంలోనే ఇన్ని అభివృద్ధి పూర్తి చేస్తామని కడియం పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, నీల గట్టయ్య, బూర్ల శంకర్, రాజేష్ నాయక్, అన్నం బ్రహ్మారెడ్డి, రజాక్ యాదవ్, నాగరబోయిన శ్రీరాములు, పోశాల కృష్ణ, నీరటి ప్రభాకర్, దశరథ్ నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట అయ్యప్ప కి 25వ జన్మదిన వేడుకలు

**జన్మదిన వేడుకలో కరెన్సీ నోట్లతో అలంకరణ**




**నర్సంపేట/మార్చి15/ప్రజాజ్యోతి**

నర్సంపేట శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్త ఆధ్వర్యంలో నర్సంపేట శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ మూలవిరాట్టు పంచలోహ స్వామి విగ్రహానికి 25వ సంవత్సరపు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆల చైర్మన్ మాట్లాడుతూ ఆలయంలో జన్మదిన వేడుక సందర్భంగా ఏర్పాటుచేసిన పడిపూజ మహోత్సవంలో నిత్య అర్చకులు దేవిశ్మిశ్రా ఫ్రాన్స్ శివ అంకిత్ గురుస్వాముల పూజా విధానంలో 18 కౌశలపై కుంకుమ పసుపు పూలు గంగా పూజలతో ఆలయ కమిటీ, స్థల దాతలు దాతలు కలశాలను శిరస్సుపై ధరించి స్వామి వారికి అభిషేకాలు చేయగా ఆవుపాలు నెయ్యి చక్కరలతో తయారుచేసిన కేకు కట్ చేయగా నర్సంపేట అయ్యప్ప కి భక్తులందరు శుభాకాంక్షలు తెలపడం జరిగింది అని వివరిస్తు భక్తులకు అనేక వసతి సౌకర్యాలు నిమిత్తం ఆలయ నూతన నిర్మాణం యందు దాతలు పూర్తిస్థాయిలో వేసవి కాలాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య మాదారపు చంద్రశేఖర్ భూపతి లక్ష్మీనారాయణ గుప్తా ఇరుకుల్ల వీరలింగం దోమకుంట్ల సదానందం స్వామి పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీనివాస్ వేంశెట్టి శ్రీనివాస్ డాక్టర్ మోహన్ రావు విమల శింగిరి కొండ ఆండాలమ్మ గురుస్వాములు భక్తులు తలదాతలు మహారాజా పోషకులు రాజ పోషకులు పోషకులు అన్నదాతలు దాతలు ఆలయ కమిటీ బృందం గుమస్తా దేశి రాము భక్తులు పాల్గొన్నారు.

## ముత్తారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**భీమదేవరపల్లి మర్చి 15 ప్రజా జ్యోతి:**

మండలంలోని ముత్తారం గ్రామంలో రూ. 5 లక్షలతో చేపట్టనున్న సీసీ రహదారి నిర్మాణ పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, ఊరడి జేపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. మాజీ ఉప సర్పంచ్ ఊరడి యుగంధర్ రెడ్డి, దేవరాజు శంకర్, మ్యాక స్వామి, ఏనుగు సత్తిరెడ్డి, రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారత దేశ రాజకీయాలను మలుపు తిప్పిన పూలే అంబేద్కర్ వారసుడు కాన్షిరాం

**-జినక సువార్త కృష్ణమూర్తి**

**మరిపెడ,మార్చి15(ప్రజాజ్యోతి)**

మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలం డోర్నకల్ నియోజక వర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ కార్యాలయం లో మరిపెడ మండల సెక్రటరీ గుగులోత్ మోహన్ అధ్యక్షతన బాంసేఫ్,డి ఏస్ 4 ,బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాత మాన్యవర్ కాన్సిరం జయంతి సందర్భముగా పూల మాలలు వేసిన నివాళులర్పించినబహుజన్ సమాజ్ పార్టీ శ్రేణులు. ఈ కార్య క్రమానిక్ ముఖ్య అతిథిగా నియోజక వర్గ మహిళ కన్వీనర్ జినక సువార్త కృష్ణ మూర్తి గారు,విశిష్ట అతిథి గా మండల అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి హాజరు అయ్యారు. బహుజన్ సమాజ్ పార్టీ నియోజక వర్గ మహిళ కన్వీనర్ జినక సువార్త కృష్ణ మూర్తి మాట్లాడుతూ భారత దేశం లో ఉన్న బీసీ ల రిజర్వేషన్ల కోసం ఆ రోజు అంబేద్కర్ గారు కమిషన్ కోసం పట్టు పడితే కాకా కాలేర్కార్ కమిషన్ ను వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ల కు రిజర్వేషన్ లు ఇవ్వకుండా ఉన్న సమయం లో బీసీ లకు రిజర్వేషన్ లు ఇస్తాము అని ప్రభుత్వము లో వచ్చిన జనతా ప్రభుత్వం ను ఒత్తిడి చేయగా వారుకూ డా కాకా కలేర్కర్ కమిషన్ రిపోర్ట్ పాతది అని బి పి మండల్ కమిషన్ ను వేసి తప్పుకున్నది. అని అన్నారు .ఆ తరువాత కూడా బీసీ కమిషన్



సిఫార్సు లు ఇచ్చిన కూడా కాల యాపన చేసి 1994 లో అది కూడా రిజర్వేషన్ ల మీద 50% సీలింగ్ పెట్టీ స్వతంత్ర భారత దేశం బీసీ లకు రిజర్వేషన్ 45 సంవత్సరాల తరువాత ఈ మనువాద పార్టీ లు వారి వారసులు ఇవ్వడం జరిగింది ఈ మొత్తం ప్రక్రియ లో తన జీవితాంతం ఉద్యమము చేసింది కన్షీరాం గారు మాత్ర మే అని జీనక కృష్ణ మూర్తి గారు తెలిపారు. మండల సీనియర్ బహు జన్ నాయకులు గుగులోత్ దేవేందర్, జినక ఉపేందర్, కత్తుల శ్రీను,కార్తీక్ ,శ్రీకాంత్,మహిళ నాయకులు పాల్గొన్నారు.

# బహుజన కులాల రాజ్యాధికారసాధకుడు కాన్సిరాం

**-బిఎస్పిరాష్ట్రకార్యదర్శి శనిగరపురాజు**

**పరకాల, మార్చి 15 బీ(ప్రజాజ్యోతి )**



బీబహుజన కులాల రాజ్యాధికార సాధకుడు కాన్సీ రామ్ అని బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి శనిగరం రాజు అన్నారు .శనివారం కాన్సీరామ్ 91వ జయంతి వేడుకలను పురస్కరించుకొని స్థానిక పోచమ్మ గుడి నుండి బస్టాండ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి కాన్సీరాం చిత్రపటానికి పూలమా లలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు శరత్ చంద్ర ఆధ్వర్య ంలో కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు పాల్గొని మాట్లాడుతూ దేశంలో అట్టడుగు వర్గాలకు బహుజన కులాలకు రాజ్యాధికారం రుచి చూపించి బహుజన కులాలకు ఆత్మగౌరవాన్ని,ఆత్మస్థైర్యాన్ని నింపిన గొప్ప మహానుభావులు కాన్షిరామని అన్నారు. అగ్రవర్ణాల పార్టీ కంచుకోట ఉత్తరప్రదేశ్లో బహుజన సామ్రాజ్యాన్ని రాజ్యాధికార దిశగా సాధించి మనువాద నాయకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన బహుజన కులాల రాజ్యాధికార సాధకుడు కాన్షిరాం అని కొనియాడారు. నేటి యువత కాన్సిరాం సాధనలో భాగస్వాములు కావాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల వినయ్, నాయకులు సాంబయ్య, రమేష్ ,నరేందర్ ,బిక్షపతి, దుర్గ ప్రసాద్ ,రవళి ,అనిల్, హరీష్,రాహుల్ ,ప్రభాస్, పాల్గొన్నారు. 66

# రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు



**హసన్ పర్తి, మార్చి-15 (ప్రజాజ్యోతి):**

హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో రోడ్ల నిర్మాణం పనులను పరిశీలించిన హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి. వెంకట్రాం నరసింహారెడ్డి మరియు వారితోపాటు చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి,మాజీ వైస్ బండ రత్నాకర్ రెడ్డి, భీమారం కార్పొరేటర్ జక్కుల.శ్రీనివాస్ యాదవ్, సర్పంచులు జోరుక. పూల, శ్రీరామ్, శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ సునీల్,రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్ మండల మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ స్వాతి,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌరం చరణ్ తేజ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లెదర్ పార్క్ను పునరుద్ధరించి యువతకు ఉపాధి కల్పించాలి

**-సీఎం రేవంత్ రెడ్డి లెదర్ పార్క్పై స్పష్టమైన ప్రకటన చేయాలి, -సిపిఎం మండల కార్యదర్శి మునిగేల రమేష్**



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 15 ( ప్రజాజ్యోతి ) :-**

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ లోని శివుని పెల్లి శివారులో నిర్మించిన లెదర్ పార్కును పునరుద్ధరించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం సందర్శించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ 2003లో స్థానికంగా ఉన్న చర్మకారుల ఉపాధికై ఆనాటి మంత్రిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేసి నిర్మించిన లెదర్ పార్కు నిరుపయోగంగా మారిందని అన్నారు. ఆదివారం రోజున నియోజకవర్గ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందున లెదర్ పార్క్ పై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 25 ఎకరాలలో నిర్మాణానికి తలపెట్టిన లెదర్ పార్కు నాడు మంత్రిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతిలో పైనే శంకుస్థాపన జరిగి నేడు నిరుపేగంగా ఉందని అన్నారు. ఇది ఉపయోగంలోకి వస్తే ఈ ప్రాంత యువతకి ప్రత్యక్షంగా 2000 మందికి పరోక్షంగా 2000 మందికి ఉపాధి చూపిస్తుందని అన్నారు. లెదర్ పార్కు పునరుద్ధరణపై స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెల్లి రేపు జరిగే సభలో స్పష్టమైన ప్రకటన చేయించాలని కోరారు. నియోజకవర్గంలో ఎంతోమంది చదువుకున్న యువత నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతున్నారని, పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. నియోజకవర్గంలో పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఎండిపోయిన పంటలకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను (ఆరు గ్యారంటీలను) సీఎం రేవంత్ రెడ్డి పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజల విశ్వాసం కోల్పోయి గత ప్రభుత్వాలకు పట్టిన పరిస్థితి ఈ ప్రభుత్వానికి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చిలుముల్ల భాస్కర్, మంద మహేందర్, మునిగే నరసింహులు కత్తుల రాజు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు దైద కుమార్,పోలాసు పద్మాకర్, శాతపురం రవి, మర్రి సతీష్, కొలిపాక అశోక్, కవ్వకొల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు



**హసన్ పర్తి, మార్చి-15(ప్రజాజ్యోతి):**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏప్రిల్ 27 న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ ఏర్పాటుకు హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేటలో (సభాస్థలి) చేయాల్సిన ఏర్పాట్లను మరియు సభాస్థలికి అనుసంధానంగా ఉన్న ప్రధాన రహదాలను, పార్కింగ్ స్థలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి , దాస్యం వినయ్ భాస్కర్,పెద్ది సుదర్శన్ రెడ్డి,నన్నపనేని నరేందర్. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 61

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**హసన్ పర్తి, మార్చి-15(ప్రజాజ్యోతి):**

హసన్ పర్తి మండలం సీతానాగరం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ ప్రవీణ్ యాదవ్ తాత గారు సానబోయిన కనకయ్య అనారోగ్యంతో మరణించగా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కుకట్ల రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ యాదవ్, కాంగ్రెస్ నాయకుడు సంతోష్ కుకట్ల కుమారస్వామి, కారోబార్ సూదుల సునీల్ రెడ్డి, మట్టెడ భరత్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన నాయకులు



**హసన్ పర్తి, మార్చి-15(ప్రజాజ్యోతి):**

హసన్ ఫర్తి మండలం తాహసిల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న దీక్షలను ఆరెపల్లి పవన్ మాదిగ సందర్శించి తన సంఘీభావాన్ని తెలియజేయడం జరిగినది. ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలి. అసెంబ్లీ సమావేశాలలో మాదిగల జనాభా దామాష ప్రకారం ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను నాలుగు గ్రూపులుగా చేసి ప్రస్తుతం ప్రకటిస్తున్న ఉద్యోగ నియమాకాలలో మాదిగ మరియు ఉప కులాలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. దీక్షలకు ఎమ్మార్పీఎస్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పుట్ట రవి మాదిగ సంఘీభావం ప్రకటించారు. ఈ దీక్షలో కూర్చున్నవారు ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి,ఎంఎస్పి సీనియర్ నాయకులు నమ్మిండ్ల సూర్యం,ఎం ఎస్ పి మండల కన్వీనర్ మంద వీరస్వామి,బండారి అఖిల్,నమిండ్ల ప్రవీణ్, బండారి రాము,మాదిగ మహిళా సమాఖ్య అధ్యక్షులు. దామెర భాగ్య మాదిగ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ సప్లై టాస్క్‌ఫోర్స్ టీం ఏర్పాటు



**పరకాల,బీ మార్చి 15 (ప్రజాజ్యోతి)**

పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వేసవి కాలంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించుటకు వాటర్ సప్లై టాస్కోర్స్ టీం ను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పరకాల పట్టణంలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా మున్సిపల్ సిబ్బందిచే ఐదుగురు సభ్యుల తో ఒక టీమును ఏర్పాటు చేసి వారి ద్వారా వెనువెంటనే త్రాగు నీరు సమస్యను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని అందుకుగాను పట్టణ ప్రజలు త్రాగు నీరు ఎద్దడి నివారణకు మొబైల్ 99891 33 635 నంబర్ కు ఫిర్యాదు చేసి సమస్య పరిష్కారానికి సహకరించగలరని మున్సిపల్ కమిషనర్ సి హెచ్ వెంకటేష్ తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు చల్లా పరామర్శ



**ఆత్మకూరు, మార్చి 15 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కాకాని శ్రీధర్ నిన్న రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడగా హనుమకొండలోని ఓ ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స పొందున్న అతన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందివ్వాలని వైద్యులను కోరారు. ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గారి వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దశ దిన కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు



**హసన్ పర్తి, మార్చి-15(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలానికి చెందిన మాజీ ఎర్రగట్టుగుట్ట దేవస్థాన చైర్మన్ బల్లుకురి. శ్రీనివాస్ యొక్క తల్లి గారైన బల్లుకురి. వనమ్మ దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి. వెంకట్రామ్ నరసింహారెడ్డి వారితోపాటు చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి,మాజీ వైస్ బండ రత్నాకర్ రెడ్డి,లక్ష్మారెడ్డి, శ్రీరామ్,పుల్ల రవి,మదన్ గౌడ్,జగన్ మోహన్ రెడ్డి, రాజు,రామ్ రెడ్డి మరియు తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి అఖిలపక్ష పోరాటం

**రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల తీర్మానం**



**తొర్రూరు, మార్చి 15 (ప్రజా జ్యోతి )**

డివిజన్ కేంద్రమైన తొర్రూరు ప్రాంత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ, సీపీఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో నేడు తొర్రూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ముంజంపల్లి వీరన్న, ఎండీ యాకుబ్, బందు మహేందర్ లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ తొర్రూరులో 100 పడకల హాస్పిటల్ మంజూరై సంవత్సరం గడిచిన నేటికీ ఎక్కడ దాని నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హాస్పిటల్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని వారు కోరారు. తొర్రూర్ ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న డ్రైనేజీ పనులు అసంపూర్తిగా అడ్డదిడ్డంగా ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేయాలని కోరారు. రోడ్డు నుంచి డ్రైనేజీ వరకు మధ్యలో సిసి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూరు నుండి ఇతర ప్రాంతాలకు తరలించిన ఆర్ అండ్ బి, నీటిపారుదల,సబ్ ట్రెజరీ ఆఫీస్, సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఫైర్ స్టేషన్ తొర్రూర్ లో పునః ప్రారంభించాలని అన్నారు. తొర్రూరు పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ పనులు వెంటనే పూర్తి చేయా లని, అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ మంజూరు ఇవ్వాలని వారు కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజల కు రైతులకు ఉపయోగపడే విధంగా అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్ని సమస్యల పరిష్కారం కొరకు పార్టీలకు సంఘాలకు అతీతంగా తొరూరు ప్రాంత ప్రజా సమస్యల కోరిక వేదికకు మద్దతుగా ఉండి సమస్యలు పోరాటానికి సిద్ధమని రౌండ్ టేబుల్ సమావేశానికి వచ్చిన వక్తలు తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు తమర విశ్వేశ్వరరావు కొత్తపల్లి రవి, బొల్లం అశోక్ ఊడుగుల లింగయ్య, ఆలకుంట్ల సాయిలు, పిఏసిఎస్ మండల చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, తొర్రూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బందు నారాయణ సోమిరెడ్డి కోటయ్య, జనసేన పార్టీ అధ్యక్షులు వెల్తూరి నాగేష్ బీఎస్పీ నాయకులు ఎల్ల శ్రీను, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు బిందు శ్రీను, బార్ అసోసియేషన్ నాయకులు ప్రవీణ్ రాజు, యుటిఎఫ్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ మండల అధ్యక్షులు నాగమల్లయ్య, ప్రముఖ వ్యాపారవేత్త రేఫూరి వెంకన్న, నల్లపు సతీష్, మర్యా సాంబయ్య, కిరణ్, బిక్షపతి,నాగన్న, సదకర్,ప్రదీప్,కుర్ర శ్రీను,బసన బాయిన మహేష్,విక్రమ్, లక్ష్మణ్ , వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**- తహశీల్దార్ శ్రీనివాస్**



**మహాముత్తారం,మార్చి, 15(ప్రజాజ్యోతి):** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరములను చేరుకోవాలని ఎమ్మార్వో శ్రీనివాస్ అన్నారు. ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు అందజేశారు. ఈ వీడ్కోలు సమావేశానికి పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పాశం సంజీవరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో దండు శ్రీనివాస్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యానికి అనుగుణంగా సరైన ప్రణాళిక అమలుపరిచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కలలు కానీ వాటినీ నిజం చేసుకోవాలని కన్నవారి కలలు సాకారం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి 10 జిపిఏ సాధించి జిల్లాకే మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి మాట్లాడుతూ సరైన ప్రణాళికతో చదివినట్లయితే విద్యార్థులు జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చదువే ఆయుధమని ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదివి పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు తెలిపారు. పదో తరగతి విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాటి నుండి ములుగు పల్లి పాఠశాలలో చదువుకున్నామని పాఠశాలను వదిలి వెళ్లాలంటే బాధగా ఉందని అయినా కూడా తప్పక అనుకున్న రంగంలో విజయం సాధిస్తామని గ్రామానికి మంచి పేరు తెస్తామని తెలిపారు. తమకు విద్యా బోధన చేసిన గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పలువురు ప్రసంగాలు డాన్సులు ఏకపాత్రాభినయంతో పాఠశాల వాతావరణమును ఒరేత్తించారు తొమ్మిది విద్యార్థులు తమకు పదవ తరగతి విద్యార్థులకు వున్న గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాధ రాజయ్య ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అనిల్ నాయక్ సకరం నాయక్ కామిడి సతీష్ రెడ్డి ,సుంకు చంద్రశకర పెనుకుల యాదగిరి గౌండి సుధాకర్ రెడ్డి పీ ఈ టీ పి వెంకటేష్ ఆర్ట్ టీచర్ వేంకటేశ్వర్లు సంపంగి సదయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత మత్తుపదార్థాలకు బానిసలు కావద్దు

**-గంజాయి రహిత మండలంగా వెంకటాపూర్ ను తయారు చేయాలి**
**-మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి**
**-ములుగు డీఎస్పీ ఎన్.రవీందర్**



**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):** ప్రస్తుత సమాజంలో యువత సన్మార్గంలో నడుచుకోవాలని మత్తు పదార్థాలకు బానిస కావద్దని ములుగు డీఎస్పీ రవీందర్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాతనేరస్తులతో పాటు అనుమానిత వ్యక్తులకు వెంకటాపూర్ మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో శనివారం కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ములుగు డీఎస్పీ రవీందర్ హాజరై వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ.. యువత పెడదారిన వెళ్లొద్దని అన్నారు. ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. సమాజానికి హానిచేసే మాదకద్రవ్యాల నిర్మూలనకు మండలంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. గంజాయి రహిత మండలంగా వెంకటాపూర్ మండలంను తయారు చేసుకోవాలని అన్నారు. గంజాయి నిర్మూలన కోసం ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల సహకారంతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మత్తుపదార్థాల నిర్మూలనకు యాంటీ డ్రగ్స్ వారియర్స్ పేరుతో కమిటీ లు సైతం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలకు హాని కలిగించే గంజాయితో పాటు మత్తుపదార్థాలు,మాదక ద్రవ్యాల రవాణా గురించి తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. వెంకటాపూర్ మండలంలోని పాత నేరస్తుల పై,సస్పెక్టెడ్ వ్యక్తుల పై ఎప్పుడు నిఘా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా మండలంలో యాంటీ నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందలతో తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో మత్తు పదార్థాల నివారణకు వెంకటాపూర్ పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని డీఎస్పీ కొనియాడారు. అనంతరం ములుగు డీఎస్పీ రవీందర్ తో పాటు ములుగు సిఐ శంకర్,వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్,పోలీస్ సిబ్బంది మండలంలోని వెళ్తుర్లపల్లి క్రాస్ వద్దకు చేరుకొని రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశమై మాట్లాడారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై డీఎస్పీ రవీందర్ కమిటీ సభ్యులతో చర్చించారు.

## ఎర్రగట్టు జాతరలో మెడికల్ క్యాంపు నిర్వహణ

**- మెడికల్ ఆఫీసర్ రాంబాబు**

హసన్ పర్తి మండలం భీమారంలో జరుగుతున్న ఎర్రగట్టు జాతరలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ రోజు 30 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం యూపీఎస్సీ హసన్ పర్తి మెడికల్ ఆఫీసర్ రాంబాబు మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని మరియు క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి అని భక్తులను కోరారు. ఇందులో ఏ ఎన్ యం లు ప్రశాంతి, ఈశ్వరమ్మ, స్వరూప, హెల్త్ అసిస్టెంట్స్ సంతోష్ కుమార్, ఇంద్రారెడ్డి లు పాల్గొన్నారు. 55 5

## కృత్రిమ మేధ బోధనను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంఈవో సునితా రాణి**





**భీముదేవరపల్లి మార్చ్ 15 ప్రజాజ్యోతి..**

. కృత్రిమ మేధ (ఏఐ) బోధనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి మారెపల్లి సునితా రాణి తెలిపారు. శనివారం మండలంలోని ముల్కనూరు ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధా గదిని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అభ్యాసనా సామర్థ్యాలు పెంచేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు స్వయంగా భాషా సామర్థ్యాలు సాధన చేసి ఆంగ్లభాషపై అలవోకగా పట్టు సాధిస్తారని పేర్కొన్నారు. తెలుగు భాష ద్వారా ఇంగ్లిష్ నేర్చుకోవడంలో కృత్రిమ మేధ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కృత్రిమ మేధ బోధనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పోలవేని రవి ప్రకాష్, పాఠశాల హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు కొమురయ్య, రాజ్య ప్రభ, శ్రీదేవి, రాధిక, రాజునాయక్, సీఆర్పీ హిమాసాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరకు 50వేల నష్టపరిహారం చెల్లించాలి



**పాలకుర్తి మార్చి 15( ప్రజా జ్యోతి )** పంట నష్టపోయిన రైతులకు సర్వే చేయించి ఎకరాకు 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని, దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సేవ చేస్తున్నామని కల్లబొల్లి మాటలతో కాలం వెళ్ళదిస్తుందన్నారు. పాలకుర్తి లో ఉన్న రిజర్వాయర్ గత ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు ప్రారంబించి అది పూర్తి చేయలేదని ఈ ప్రభుత్వం రిజర్వాయర్ పూర్తిచేయాలని చెరువులు కుంటలలో నీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని. ప్రభుత్వాలు రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని. రైతాంగాన్ని ఆదుకోవాలని తెలిపారు. రైతులు పంటలకు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కడుతున్నారని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. దేవాదుల సామర్థ్యం పూరిస్థాయిలో వినియోగించు కోకపోవడం వల్ల రైతులకు శాపంగా మారిందని, ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోకపోవడం వల్లనే రైతుల పంటలు ఎండిపోతున్న దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఎండిపోయిన పంటలను సర్వే చేసి నష్టపరిహారం అందించాలని లేనియెడల రైతులను ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, వివిధ గ్రామాల నాయకులు పనికిరా భాస్కర్, నక్క రవి, సాయిలు, పి సాంబయ్య, కౌడగాని మల్లేష్, యాదనాల చిరంజీవి, మామిడాల సోమయ్య, సోమ నరసయ్య, టి లింగన్న పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడియేషన్

**- టీయుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ**



**హనుమకొండ జిల్లా ప్రతినిధిబీ మార్చి 15, ( ప్రజా జ్యోతి )**

జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కోసం పోరాడుతామని టీయూడబ్ల్యూజే (ఐజేయు )రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ అన్నారు . శనివారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో హనుమకొండ ,వరంగల్ జిల్లాల టి యుడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడేషన్ల విషయంలో కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. డెస్క్ జర్నలిస్టులతో సహా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా అక్రిడేషన్ నిబంధనలు పెట్టి చిన్న పత్రికలకు ఏ బి సి డి లుగా వర్గీకరించారని ,భాషా ప్రాతిపదిక నిబంధనతో ఉర్దూ పత్రికలకు అన్యాయం చేస్తే కోర్టుకు వెళ్లి ఆ నిబంధనలను తొలగించామని అన్నారు. జర్నలిస్టులకు ఆరోగ్య పథకం కావాలని ,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆర్థిక శాఖ ,ఆరోగ్యశాఖ మంత్రులను కలిసి విన్నపించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా జి హెచ్ఎస్ ప్రారంభిం చాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇప్పటికే ప్రెస్ అకాడమీ ద్వారా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు లక్ష రూపాయలతో పాటు జర్నలిస్టు భార్యకు ఐదేళ్లపాటు నెలకు 3000 పెన్షన్ అందించడం జరుగుతుందని ,జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం టియుడబ్ల్యూజేకృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడే సంఘం టీయూడబ్ల్యూజే మాత్రమేనని అన్నారు. ఏ ప్రభుత్వానికి భజన చేయడం లేదని 70 ఏండ్లు గా టియుడబ్ల్యూజే (ఐజేయు )రాష్ట్రంలో పోరాడుతుందని అన్నారు. డెస్క్ జర్నలిస్టులతో సహా జర్నలిస్టుల అక్రిడేషన్ లపై ఇతరులు చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని తిప్పి కొట్టేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడి పల్లి మధు ,సీనియర్ నాయకులు దాసరి కృష్ణారెడ్డి ,వరంగల్ జిల్లాఅధ్యక్షులు రామచందర్ ,హనుమకొండ ,వరంగల్ జిల్లాల కార్యదర్శి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, వేణుమాధవ్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు ,బొల్లారపు సదయ్య ,జాతీయ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రజనీకాంత్ ,గుంటి విద్యాసాగర్ ,రెండు జిల్లాల ఆఫీసర్ బేరర్లు ,కార్యవర్గ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నిరంతరం కృషిచేసిన రామచంద్రం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి మార్చి 15( ప్రజా జ్యోతి )**

ప్రజా సమస్యల పరిష్కారానికి రెండు దశాబ్దాలు ప్రజా సేవ చేసిన చిట్యాల ఐలమ్మ మనవడు రామచంద్రం నిరంతరం కృషి చేశాడని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్ లో నిర్వహించిన సంతాప సభలో పాల్గొని రామచంద్రం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారుమాట్లాడు తూ చిట్యాల రామచంద్రం గ్రామానికి ఎంతో సేవ చేసిన గొప్ప నాయకుడని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని, వారి ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందన్నారు.. రైతులు, కార్మికులు, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించారని, చాకలి ఐలమ్మ వారసునిగా తన రాజకీయ జీవితం ప్రజా సేవకి అంకితం చేశారని వారి కుటుంబ సభ్యులకు మిత్రులకు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మాజీ సర్పంచ్ లు యాతాంతరావు, కమ్మగాని ఆంజనేయులు, ఏంసి మాజీ చైర్మన్ లు ఎర్రబెల్లి రాఘవరావు, ప్రసాద్ రావు, జిల్లానాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, చిలువేరు కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,, కులసంఘాల, వివిధ గ్రామాల నాయకులు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకు 'స్ఫూర్తి' కార్యక్రమం

**- జిల్లాలోని 10 మండలాల్లోని 64 పాఠశాలలు, వసతి గృహాల్లో స్ఫూర్తి కార్యక్రమం**

**- జిల్లాలో మొట్టమొదటిసారిగా వినూత్నరీతిలో 'స్ఫూర్తి' కార్యక్రమం..**

**వరంగల్ బ్యూరో, మార్చి 15 (ప్రజాజ్యోతి):**

విద్యార్థులకు ఉద్వేగాలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం పెంచేందుకు 'స్ఫూర్తి' కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని 10 మండలాల్లోని 64 పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న 6 నుండి 9 తరగతి విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమం జిల్లా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ గారి ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లాలో మొట్ట మొదటిసారిగా వినూత్న రీతిలో ఈ నెల 8వ తేదీన జిల్లాలో శ్రీకారం చుట్టడం జరిగింది. విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యా యులు జిల్లా అధికారుల సమన్వయం తో విద్యార్థులకు ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై వివరించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించడం జరిగింది. ఇదివరకే వరంగల్ జిల్లా లోని 13 మండలాల్లో విద్యానభ్యసి స్తున్న 6 నుండి 12 వ తరగతి ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలు ప్రతి శనివారం నాలుగు వారాల పాటు స్ఫూర్తి కార్యక్రమాలను నిర్వహించి 10, 12 తరగతి పరీక్షల కు హాజరు అయ్యే విద్యార్థులకు ప్రోత్సహిస్తూ వారికి ఎదురయ్యే సమస్యలు పోటీ తత్వం, అడ్డంకులు, సవాళ్లు, అనుకోని పరిస్థితులు, ఒత్తిడీలు, ఎత్తుగడలు, సమయస్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోనే విధంగా ఈ కార్యక్రమం ద్వారా వివరించి ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులుగా నియమించిన వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయా పాఠశాలల వసతి గృహాల ప్రిన్సిపాల్ లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపి బలరాం నాయక్ కు సన్మానం



**గార్ల,మార్చి 15 (ప్రజా జ్యోతి)**
గార్ల మండలం మహబూబాబాద్ జిల్లా లో మహబూబాబాద్ ఎంపి పొరిక బలరాం నాయక్ ను గార్ల ప్రజలు పుర ప్రముఖులు ఘనం గా సన్మానించుకున్నారు. గార్ల మండల ప్రజల కొరకు రైల్వే స్టేషన్ లో సుమారు రెండు సంవత్సరాల నుండి నిలుపుదల చేస్తున్న మణుగూరు ఎక్స్ ప్రెస్ రైలు ఈ మధ్య నిలుపుదల ను రద్దు చేయగా గార్ల ప్రముఖులు రాజకీయ నాయకులు ఎంపి బలరాం నాయక్ మణుగూరు ఎక్స్ ప్రెస్ రైలు హాల్టింగ్ కొరకు కృషిచేసిన ఎంపీ బలరాం నాయక్ కు అఖిలపక్షం ప్రయాణికుల కమిటీ తరపున కృతజ్ఞతలు తెలుపుతూ గుగులోత్ శ్రీను ఇంట్లో కార్యక్రమం వచ్చిన ఎంపి కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే అఖిలపక్షం, ప్రయాణికుల కమిటీ మరియు సామాజిక సేవ నాయకుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేసి భవిష్యత్తులో వెనుకబడిన గార్ల అభివృద్ధి కొరకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ధనియాకుల రామారావు, జితేందర్ అగర్వాల్, కే శ్రీనివాస్, మాన్య, జంపాల వెంకన్న, మురళి, కత్తి సత్యం, పానుగంటి రాధాకృష్ణ, ఈశ్వర్ లింగం శివాజీ టైలర్ గోపి చిలకబాబు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**-బిజెపి మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు**



గణపురం ప్రజాజ్యోతి మార్చి 15 రూపాయి కడితే 46 పైసలు మాత్రమే కేంద్రం తిరిగి ఇస్తుందని గతంలో చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రోజూ అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా నిధులు ఇస్తుందో అందరికీ అర్థమయ్యేలా చెప్పడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గణపురం మండల బిజెపి అధ్యక్షుడు ఊర నవీన్ రావ్ శనివారం కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిధుల కేటాయింపు పై అసెంబ్లీలో మాట్లాడడం హర్షించదగ్గ విషయమని నవీన్ రావు అన్నారు. ప్రపంచ బ్యాంకు నుండి హెల్త్ ఇన్స్టిట్యూట్ కోసం సహకరించిం దని ముక్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఆన్ ది రికార్డు చెప్పి తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి కి కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కృశి చేస్తుందని చెప్పారని అన్నారు.

## ఆరోగ్యకేంద్రాన్నిసందర్శించిన ఏడి నాగయ్య



**వాజేడు, మార్చి 15, ప్రజాజ్యోతి:**
ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఎంటమాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య శనివారం సందర్శించారు. వైద్యశాలలో వైద్య సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి ల్యాబ్ లో రికార్డులను పరిశీలించారు. జంగాలపల్లి గ్రామంలో వలస కూలీలలో ఒక వ్యక్తికి మలేరియా పాజిటివ్ రావడంతో వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకోని, మిగిలిన వారికి కూడా ఆర్డిటి పరీక్షలు చేసి, దోమల మందు పిచికారి చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. మాట్లాడుతూ మండలంలోని ప్రజల, వలస కూలీల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆశా కార్యకర్త రోజు విడిచి రోజు గ్రామంలో సందర్శించాలని, ఆశ కార్యకర్త దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ తరుణ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హెచ్ఈఓ అజయ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, ఎల్ టి మురళి, ఆశా కార్యకర్త లక్ష్మి, ఉన్నారు.

# ఎంజీఎం ఓపి వైద్యుల నిర్లక్ష్యానికి యువకుడి మృతి

- రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి చికిత్స ఇవ్వకుండా ఇంటికి పంపిన డాక్టర్లు
- హెూలీ రోజు స్కానింగ్ లేదంటూ డిశ్చార్జ్
- ఇంటికి వెళ్లిన వ్యక్తి నిద్రలోనే మృతి
- కటాక్షపూర్ శివారులో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం







**వరంగల్ బ్యూరో /ఆత్మకూర్, మార్చి 15 (ప్రజాజ్యోతి):**
ఎంజీయం ఓపి వైద్యుల నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం బలయ్యింది. స్కానింగ్ అందుబాటులో లేనప్పుడు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్లు చెప్పి ఉంటే యువకుని ప్రాణం దక్కేది. డాక్టర్లు దేవుళ్ళు గా భావించే బాధితురాలు నీ భర్తకు ఏమి కాలేదు ఇంటికి తీసుకెళ్లండి అంటే.. వాళ్ళ మాటే దైవ వాక్కుగా భావించి.. ఇంటికి తీసుకెళ్ళితే తెల్లారే సరికి శవమాయ్యడు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని కనీసం 48 గంటలు అబ్సర్వేషన్ లో ఉంచాల్సిన ఓపి సిబ్బంది గంట వ్యవధిలోనే డిశ్చార్జ్ చేయటం గమనార్హం. హెూలీ రోజున బైక్ అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొన్న ప్రమాదంలో యువకుడు మృత్యువాత పడ్డాడు. ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి శనివారం మృతి చెందినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధన్నపేట మండలం కొత్తపెల్లి గ్రామానికి చెందిన నాగశివ (27) ములుగు జిల్లాకు చెందిన సిద్దు రాజు వద్ద ఇసుక లారీ డ్రైవర్ గాపనిచేస్తున్నాడు. శుక్రవారం స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వస్తుండగా మార్గమధ్యలో కటాక్షపూర్ శివారులోకి రాగానే ఎదురుగా వస్తున్న భారీ వాహనం లైట్ ఫోకస్ తో బైకు అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టాడు. దీంతోతీవ్రంగా గాయపడిన నాగ శివను స్థానికులు 108 లో ఎంజీఎంకు తరలించారు. చికిత్స అనంతరం డాక్టర్ల సూచన మేరకు శుక్రవారం స్వగ్రామం కొత్తపెల్లి గ్రామంలో ఇంటికి తీసుకెళ్లి స్నానం చేయించి శుక్రవారం రాత్రి 10. 30 ని. లకు పడుకో బెట్టారు. శనివారం తెల్లవారు జామున చూస్తే ఇంట్లో మృతి చెంది ఉన్నాడు. మృతుడి భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. 48



# వేసవిలో సరిపడా నీరు తాగాలి...

**హనుమకొండ జిల్లా ప్రతినిదిమార్చి, 15(ప్రజాజ్యోతి):**
ఈసారి మార్చి ఆరంభం నుండే ఎండలు దంచి కొడుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణో గ్రతలతో.. అనారోగ్య సమస్యలు ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటినుంచి జూ న్ నెల వరకు సూర్య తాపం కొనసాగే అవకాశం ఉంది. ఈ నేపద్యములో ప్రజలు త గినంత నీటిని తీసుకుంటూ.. శరీర ఉష్ణోగ్రత పెరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. వేసవిలో ఎదు రయ్యే అనారోగ్యసమస్యలు.. తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. శరీర ఉష్ణోగ్రత పెరిగితే.. ఎండలు ఎక్కువైనప్పుడు శరీర ఉష్ణోగ్రత అధికంగా పెరుగు తుంది. దీనితో శరీరంలో నీరు బాగా పోవడం వలన డీ హైడ్రేషన్ తో పాటుగా జీర్ణకోశ సంబంధిత వ్యాధులు.. విరోచనాలు.. గుండె వలయాలలో మార్పులు.. రక్తపోటులో హెచ్చు తగ్గులు.. మూత్రపిండాలలో రాళ్లు.. మూత్రనాలాల సమస్యలు.. వేడి దద్దుర్లు.. వచ్చే అవకాశం ఉంటుంది.. తగినంత ఆక్సిజన్ అవసరం.. వేసవిలో సాధారణంగా మూత్ర పిండాలలో సమస్య ఎక్కువగా ఉంటుంది. శరీరానికి సరిపడా నీరు తాగకపోవడంతో పాటు గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉండి బయటకు ఎక్కువగా విసర్జిస్తుంది. దీనితో పలు రకాల సమస్యలు తలెత్తుతాయి. మన శరీరంలో కండరాలకు తగి న ఆక్సిజన్ అవసరం.. ఉష్ణోగ్రతల ప్రభావంతో శరీరంలో నీరు తగ్గినప్పుడు కండరా లు పట్టేస్తాయి. కండరాలకు శరీరం నుంచి తగిన ఆక్సిజన్ అందినప్పుడు ఇతర మా ర్గాలలో



అవసరాలను తీర్చుకునే క్రమంలో ప్లాస్టిక్ యాసిడ్ ఉత్పత్తి చేస్తాయి. దీంతో కిడ్నీలపై ప్రభావం చూపి అవి ఫెయి లయ్యే అవకాశం ఉంటుంది. నీళ్ల విరోచనాలతో కూడా కిడ్నీలు పాడవడానికి ఆస్కారం ఉంటుంది. దీర్ఘకాలిక రోగులు జాగ్రత్తలు వహించాలి.. బిపి వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండాలని.. అవసరమైతే డాక్ట ర్లను సంప్రదించి వారి సూచనలు పాటించాలి. వేసవిలో వచ్చే అనేక అనారోగ్య సమ స్యలకు తలనొప్పి.. తొలి హెచ్చరికగా భావించాలి. వెంటనే తగ్గకుంటే డాక్టర్లను సంప్రదించాలి. ఈ కాలంలో ఒత్తిడి నిద్రలేమి.. చికాకు.. ఉత్సాహము తగ్గటం.. నీరసించి పో వడం.. వంటి లక్షణాలు చాలా మందిలో కనిపి స్తాయి. సాధారణంగా నేడు వ్యాయా మం అవస రం.. వేసవిలో అతి చల్లని నీటిని అసలు తాగవద్దు . అతిగా వ్యాయామం కూడా చేయడం సరి కాదు. తగిన విరామంతో సరిపడ నీరు తీసుకుంటూ వ్యాయా మం చేయాలి. చల్లని నీటితో స్నానం చేయడం శరీర భాగాలను కడుక్కోవడం సరికా దు. ఎండలో తిరిగి వచ్చిన వారు ఒక్కసారిగా చల్లని నీటిని తాగితే.. . స్నానం చేస్తే రక్తనాళాలు కుషించుకుపోయే అవకాశం ఉంటుంది. దీనితో గుండెపోటుకు గురి అ య్యే అవకాశాలు ఉంటాయి. కాబట్టి ఎండ నుంచి వచ్చినవారు సాధారణ నీరు త్రా గడం శ్రేయస్కరం. చల్లని నీరు.. రసాయనాలు తీసుకోవడంతో గొంతు నొప్పి.. ఇతర సమస్యలు వస్తాయని గుర్తుంచుకోవాలి . జాగ్రత్తలు.. రోజు ఎండలో కాకుండా నీడ ప్రదేశాలలో ఉండేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి.. శరీర ఉష్ణోగ్రతలు పెరగకుండా నీరు త్రా గాలి. . ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.. సి విటమిన్ పుష్కలంగా ఉండే పదా ర్థాలు మజ్జిగ.. ఓఆర్ఎస్ వంటివి తీసుకోవాలి.. కాటన్.. పలచటి దుస్తులు ధరించడ ము మంచిది. పనికి వెళ్లినవారు ఏకధాటిగా ఎండలో ఉండకుండా మధ్య.. మధ్యలో విరామం తీసుకోవాలి. వడదెబ్బతో బాధపడుతున్న వ్యక్తులను చల్లని నీటితో స్పాం జ్ చేయాలి. అయినా మెరుగుదల కనబడకపోతే వెంటనే ఆసుపత్రికి తరలించాలి. అర్హత గల వైద్యు లచే చికిత్స పొందాలి. అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మె రుగైన వైద్య సేవలు పొందవచ్చు. ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీలోని అంగన్వాడీ టీచర్లు.. ఆశా కార్యకర్తలు.. ఫీల్డ్ అసిస్టెంట్లు.. ఓఆర్ ఎస్ ప్యాకెట్లు ఉంచడం జరుగుతుందని అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు.